# జలధార–జలహారతి పనులపై కలెక్టర్ సమీక్ష

## ఇరిగేషన్ చెరువులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్



**యర్రావారిపాలెం, ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా చేపట్టిన జలధార-జలహారతి కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ అధికారులకు ఆదేశించారు. గురువారం యర్రావారిపాలెం మండల పరిధిలో ఇరిగేషన్ శాఖకు చెందిన పనులను పరిశీలిస్తూ, ప్రతిపాదిత 67 పనుల్లో భాగంగా 5 చెరువులను ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నగొట్టిగల్లు చెరువు సప్లై ఛానల్‌కు సంబంధించిన ప్రతిపాదనలను సమీక్షించారు. అలాగే రెడ్డి చెరువు నుంచి చిన్నగొట్టిగల్లు చెరువుకు వెళ్లే కాలువలను పరిశీలించి, వాటి అనుసంధానం, పూడికతీత పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వర్షపు నీటిని సమర్థవంతంగా నిల్వ చేయడానికి కాలువల ద్వారా చెరువులను నింపుతూ, గొలుసుకట్టు చెరువుల వ్యవస్థను పునరుద్ధరించాల్సిన అవసరాన్ని ఆయన వెల్లడించారు. జలధార-జలహారతి కార్యక్రమం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జల మట్టాన్ని పెంచడం, సాగునీటి లభ్యతను మెరుగుపరచడం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, కాలువలు అభివృద్ధి చెందితే వ్యవసాయ రంగానికి పెద్ద ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. 100 రోజుల కార్యాచరణలో భాగంగా అన్ని పనులను నాణ్యతతో పూర్తి చేయాలని, సూచించారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, సమయానికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ఉపాధి కూలీలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్త తీసుకోవాలి



**యర్రావారిపాలెం, ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి):** ఎండలు తీవ్రమైన సందర్భంగా ప్రజలు వడదెబ్బ గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని యర్రావారిపాలెం ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి వైద్యాధికారి డా బి.వి కల్యాణ్ కుమార్ తెలిపారు. ఉదయ మాణిక్యం పంచాయతీ రెడ్డివారి పల్లిలో శుక్రవారం వడదెబ్బ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఉదయం 10 గంటల నుండి 4 గంటల లోపు బయట వెళ్ళకపోవడం మంచిదని ముక్యంగా ఉపాధి హామీ పనికి వెళ్ళే వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో శరీరంలోని ఉష్ణోగ్రత నియంత్రణ వ్యవస్థ దెబ్బతిని తలనొప్పి, నీరసం, డిహైడ్రేషన్ గురి అయ్యే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ వడదెబ్బకు గురికాకుండా కొబ్బరినీరు, గ్లూకోస్, నిమ్మరసం, అలాగే గంటకు మూడు లీటర్ల నీటిని తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబి ముక్తాభారత్ గురించి అవగాహన కల్పించారు.

# మంత్రి లోకేష్ ను విమర్శించే స్థాయి మోహిత్ రెడ్డి లేదు. అన్నా సముద్రం మధు సూదన్




**యర్రావారిపాలెం, ఏప్రిల్ 17: (వుదయం ప్రతినిధి):** విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబుని విమర్శించే స్థాయి మోహిత్ రెడ్డి నీది కాదని రాష్ట్ర రజక సంఘం డైరెక్టర్ అన్న సముద్రం మధు మధుసూదన్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దేశి రెడ్డి రఘునాథ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడతూ కూటమి ప్రభుత్వం వచ్చిన రెండేళ్లల్లో మా ఎంఎల్ఏ పులివర్తినాని మండలములో 60 కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందన్నారు. గత వైసీపీ పాలనలో మీరు చేసిన మద్యం ,ల్యాండ్ సాండ్, అవినీతి తెలిసి ప్రజలు మీ కుటుంబాన్ని రాజకీయాలకు దూరం చేశారన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు సిరివేలు రఘు, మహేష్‌నాయుడు, తలకోన చైర్మన్ సోమనాథ్ రెడ్డి, శివరాం రెడ్డి, మహిళా అధ్యక్షురాలు కొమ్మక లక్ష్మీదేవి, తెలుగు యువత అధ్యక్షులు నిరంజన్, బాలసుబ్రమణ్యం నాయుడు, దేశి రెడ్డి వేణు, శ్రీదేవి, టిడిపి సీనియర్ నాయకులు విశ్వనాథ రెడ్డి, మాజీ సర్పంచ్ రెడ్డప్ప, తదితరులు పాల్గొన్నారు.

# చేజర్లలో ఎమ్మార్వో ఆధ్వర్యంలోజనాభా గణన శిక్షణా తరగతులు



**ఆత్మకూర్ రూరల్ చేజర్ల (వుదయం ప్రతినిధి)** జనాభా గణన 2027 లో భాగంగా చేజర్ల మండలం లో తహసీల్దార్ ఆధ్వర్యం లోజరుగుతున్న సూపర్వైజర్లు మరియు ఎన్యూమరేటర్ల మొదటివిడత శిక్షణా కార్యక్రమాన్ని గౌరవ జిల్లా స్టాటిస్టికల్ అధికారి మరియు మాస్టర్ ట్రైనర్ శ్రీ S.V శ్యామ్ కుమార్ పరిశీలించి ..శిక్షణ కార్యక్రమం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ.. మండల రెవెన్యూ అధికారులను,మరియు ఫీల్డ్ ట్రైనర్ లను అభినందించడం జరిగినది.ఈ కార్యక్రమం లో మండల ఛార్జ్ ఆఫీసర్ మరియు తహసిల్దార్ శ్రీ R.మస్తానయ్య , మండల ASO శ్రీ S.భక్త వత్సలం ,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీ K.సతీష్ , మరియు ఫీల్డ్ ట్రైనర్స్ శ్రీ A. రమేష్ బాబు ,శ్రీ P. చిట్టి బాబు పాల్గొనడం జరిగింది.

# పన్ను బకాయి వసూళ్లపై మున్సిపల్ కమిషనర్ రివ్యూ మీటింగ్



**కావలి, ఏప్రిల్ 17, వుదయం ప్రతినిధి:** కావలి పురపాలక సంఘ కమీషనరు కార్యాలయ ఛాంబర్లో 28 స్వర్ణ వార్డు సచివాలయముల అడ్మిన్ సెక్రటరీలకు ఇంటి పన్ను బకాయిల వసూళ్లపై రివ్యూ మీటింగ్ శుక్రవారం జరిగింది. 2026 27 ఆర్థిక సంవత్సరమునకు ఇంటిపన్నులకు సంబంధించి ఏకమొత్తముగా చెల్లించిన వారికి 5 శాతం, రాయితీ మరియు ఇంకనూ బాకీ ఉన్న ఇంటిపన్నుల వడ్డీ నందు 50 శాతం రాయితీ ఉన్నందున వారి పరిదిలోని ఇంటిపన్నులు వసూలు చేయవలసినదిగా సూచించారు. అదే విధముగా రాయితీని వినియోగించుకొనుటకు ప్రజలకు అవగాహన కల్పించి పన్నులను వసూలు చేయవలసినదిగా తెలియజేయడమైనది. ఈ రివ్యూ మీటింగ్ నందు రెవెన్యూ సెక్షన్ అధికారులు పాల్గొనుట జరిగినది.

# కావలి రాజకీయాల్లో దూకుడు పెంచిన సుక్కు బాయ్

- ముదురుతున్న రాజకీయ వేడి
- అనుచరులను పోగు చేసుకునే క్రమంలో సుక్కు బాయ్ విఫలం
- రాత్రి ఒక మాట, ఉదయం మరో మాటతో ఎంపీపీ సుజాత
- ఎత్తుకు పై ఎత్తులు వేసే పనిలో వైసిపి రాజకీయ దూకుడు
- వైసిపినీ వీడను అంటున్న అధికార ప్రతినిధి మేకల శ్రీను



**కావలి, ఏప్రిల్ 17, వుదయం ప్రతినిధి:** రాష్ట్ర రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ స్థానిక ఎన్నికలు రాబోతున్న సమాచారం అందుతున్న క్రమంలో కావలి రాజకీయాల్లో దూకుడు పెరిగిందని చెప్పక తప్పదు. నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం రాజకీయాల్లో చోటు చేసుకుంటున్న పరిణామాలు అద్దంపట్టినట్టు దర్శనం ఇస్తుంది. కావలి రాజకీయాల్లో గత కొన్ని సంవత్సరాలుగా వైసీపీ పార్టీలో సుదీర్ఘ అనుభవం పొందిన, పార్టీలో తనదైన శైలిలో రెండవ క్యాడర్ గా ఉంటూ రాజకీయ చక్రం తిప్పి, ఒకానొక సమయంలో షాడో ఎమ్మెల్యేగా పేరొందిన మన్నెమాల సుకుమార్ రెడ్డి తన రాజకీయ దూకుడును పెంచారు. ఆ సమయంలో రాజుగా కాకపోయినా రాజయోగాన్ని నుభవించిన నాయకుడుగా, కావలిలో ఓ సామ్రాజ్యాన్ని స్థాపించుకున్నాడు. వైసిపి లో ఏఎంసీ చైర్మన్ గా పదవి పొందిన మన్నెమాల సుకుమార్ రెడ్డి, నేడు నియోజకవర్గ రాజకీయాల్లో తన ముద్రను వేసుకోవాలని ఆకాంక్షతో దూసుకుపోతున్న వైనం కనిపిస్తుంది. తనను అనుసరిస్తున్న కొంతమందిని వసపరచుకునే క్రమంలో గురువారం రాత్రి వైసిపికి చెందిన బోగోలు ఎంపీపీ సుజాత కుటుంబం పై వల విసిరారు. తనవైపుకు తిప్పుకోవాలి అని చర్చలు సాగాయి. ఆ సమయంలో ఎంపీపీ సుజాత, ఆమె భర్త వైసిపి అధికార ప్రతినిధి మేకల శ్రీనివాసులు దంపతులు ఆనందంతో ప్రకటించారు. ఇకమీదట తమ ప్రయాణం సుకుమార్ రెడ్డి తోనే అని ఆనందంతో ప్రకటించారు. అందుకు వారిని సుకుమార్ రెడ్డి అభినందించారు. ఆ విషయం తెలుసుకున్న వైసిపి నియోజకవర్గం ఇన్చార్జి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏమి జరిగిందో గానీ, తెల్లవారే సరికి మన్నెమాల సుకుమార్ రెడ్డికి ఎంపీపీ సుజాత కుటుంబం జలక్ ఇచ్చింది. శుక్రవారం ఉదయం కావలి వైసిపి కార్యాలయానికి బోగోలు ఎంపీపీ సుజాత కుటుంబం చేరుకొని విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అదే ఎంపీపీ సుజాత, ఆమె భర్త శ్రీనివాసులు ఇరువురు మాట్లాడుతూ తమ పయనం మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వెంటే అంటూ, పోతూ పోతూ సుకుమార్ రెడ్డి తమ ఇంటికి వచ్చి పోయారని కన్నీటితో ప్రకటించారు. రాత్రి మాత్రం ఆనందంతో ప్రకటించారు, మరుసటి రోజు ఉదయం మాత్రం కన్నీటితో ప్రకటించారు. ఈ తంతు అంతా గమనిస్తున్న బోగోలు మండల ప్రజలు మాత్రం రాత్రి, పగలు అనే తేడా లేకుండా జెండాలు, ఆజెండాలు మార్చుకుంటూ పోతున్న నాయకులకా మనం ఓట్లు వేసేది అని నోటిమీద వేలు వేసుకుంటూ రచ్చ బండలపై చర్చలు సాగిస్తూ విమర్శలు చేస్తున్న వైనం దర్శనం ఇస్తుంది. ముఖ్యంగా వైసిపి మండల పార్టీ క్యాడర్లో సమన్వయలోపం కనిపిస్తున్న క్రమంలో ఈ పరిణామం చోటుచేసుకుని ఉంటుంది అని పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామాలను గమనిస్తుంటే ఓపక్క వైసీపీ నుంచి బహిస్కరించబడ్డ నాయకులు సుకుమారెడ్డి ఆ పార్టీలోని కొంతమంది సెలెక్టెడ్ కార్యకర్తలపై కన్నేసి తన వైపుకు తిప్పుకోవాలి దూకుడు పెంచారని వినిపిస్తుంది. మండల కన్వీనర్ వీర రఘు పార్టీ క్యాడర్ మధ్య సమన్వయ లోపం ఉందని, ఆ పార్టీలోని పలువురు బహాటకంగానే చర్చించుకుంటున్నారు. సమన్వయం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుస్తుంది. కావలి వైసిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో బోగోలు మండల కన్వీనర్ వీర రఘు లేక పోవడం చూస్తుంటే ఒకంత విమర్శలకు దారితీస్తుంది అని తెలుస్తుంది. నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు రామరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నియోజకవర్గ ఆయా మండలాల వైసిపి కన్వీనర్ల నాయకత్వ సమన్వయం పై ప్రత్యేక దృష్టి ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నా

# లేబర్ కాంట్రాక్ట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఆత్మకూరు రూరల్ ఎప్రిల్ 17, వుదయం ప్రతినిధి:** ఆత్మకూరు రూరల్ కరటంపాడు బస్టాండు నందు లేబర్ కాంట్రాక్ట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు సర్వేపల్లి నియోజకవర్గ అబ్జర్వర్ దావా పెంచల రావు మరియు ఆత్మకూరు మండల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ జిలాని భాషా, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా శ్రీ దావా పెంచల రావు మాట్లాడుతూ దివంగత శ్రీ జ్యోతి గురవయ్య మాజీ సర్పంచ్ కరటంపాడులో స్థాపించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లేబర్ కాంట్రాక్ట్ సొసైటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించడం అభినందనీయం మరియు స్ఫూర్తిదాయకం అని వ్యాఖ్యానించారు, ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మరియు మహిళలు, కార్మికుల హక్కుల కోసం ఎంతో కృషి చేశారని ఆయన ఆశయ సాధన కోసం అందరం కృషి చేయాలని చెప్పారు, మరియొక ముఖ్య అతిథి అయిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆత్మకూరు శ్రీ జిలాని భాషా మాట్లాడుతూ ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం తోనే మనదేశంలో ప్రజాస్వామ్యం పరడవిల్లుతుందని ఈ దేశంలోని అన్ని వర్గాల వారి అభివృద్ధి సంక్షేమం మరియు హక్కుల కోసం నిరంతరం ఆయన చేసిన కృషి మరువలేనిదని, విద్యతోనే వ్యక్తిగత మరియు సమాజ అభివృద్ధి జరుగుతుందని, సమ సమాజ నిర్మాణం కోసం మరియు కుల నిర్మూలన కోసం ఆయన చేసిన కృషి అందరికీ స్ఫూర్తిదాయకం అని వ్యాఖ్యానించారు, ఆయన ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని వివరించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరటంపాడు శ్రీ పూనుగుంట రేవతి , సోమశిల ప్రాజెక్టు ఉత్తర కాలువ జల సంఘం అధ్యక్షులు శ్రీ పూనుగుంట ధనుంజయ్ , మాజీ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ శ్రీ పూనుగుంట శ్రీరాములు , మాజీ ఉప సర్పంచులు హనీఫ్ కాజా మొహిద్దిన్, ముస్లిం మైనారిటీ నాయకులు నజీర్ భాష, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లేబర్ కాంట్రాక్ట్ సొసైటీ డైరెక్టర్ శ్రీ జ్యోతి రఘు రామయ్య , ఆత్మకూరు ఉన్నత పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ శ్రీ మల్లికార్జున యాదవ్ , మాజీ అసిస్టెంట్ ఇంజనీర్ భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో శ్రీ జ్యోతి పెంచల రావు , మాజీ వర్క్ ఇన్స్పెక్టర్ నీటిపారుదల శాఖ పంటా పెంచలయ్య , ఉపాధ్యాయురాలు శ్రీ జ్యోతి పద్మజ గారు, అంబేద్కర్ వాదులు మరియు దళిత నాయకులు శ్రీ పూనుగుంట ఉదయ భాస్కర్ , శ్రీ జ్యోతి రఘురామయ్య , శ్రీ జ్యోతి సుందరయ్య , శ్రీ తానికొండ చిన్నయ్య , శ్రీ పచ్చ సుందరయ్య , శ్రీ జువ్వుగుంట చిన్న కొండయ్య , శ్రీ దివానపు శ్రీనివాసులు , శ్రీ మోడి చిన్నయ్య , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మరియు మాజీ కాంట్రాక్ట్ ఇంజనీర్ ఇస్రో శ్రీ జ్యోతి అరుణ్ కుమార్ , శ్రీ పేరం ప్రవీణ్ కుమార్ , శ్రీ జ్యోతి క్రాంతి కుమార్ , శ్రీ పూనుగుంట శ్రీకాంత్ , శ్రీ కొంగి పెంచల రావు , ముస్లిం మైనారిటీ నాయకులు, గ్రామ పెద్దలు, సాతాన పల్లి గ్రామస్తులు, బీసీ నాయకులు శ్రీ పెంచల రావు , శ్రీ కొండయ్య గారు, తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ తిరుపతి నాయుడు , తదితరులు పాల్గొని జయంతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# పెంచలకోన ట్రస్ట్ బోర్డు మెంబర్గా అవకాశం ఇచ్చిన దేవదాయ శాఖ మంత్రికి కృతజ్ఞతలు- చీర్ల వెంకటేశ్వర్లు



**ఆత్మకూరు రూరల్ చేజర్ల ఎప్రిల్ 17, వుదయం ప్రతినిధి:** రాపూరు శ్రీ పెనుసుల లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్గా ఎన్నికైన జిల్లా టిడిపి బీసీల ఉపాధ్యక్షుడు చీర్ల వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు చీర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. నాకు శ్రీ పెనుసుల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్గా అవకాశం కల్పించిన రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి సర్వదా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని బొల్లినేని ఎడ్యుకేట్ డైరెక్టర్ టిడిపి సీనియర్ నాయకుడు తాళ్లూరి గిరినాయుడు కి కూడా కృతజ్ఞతలు అని. ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. మొదటినుండి టిడిపి పార్టీకి సేవ చేస్తూ పార్టీయే సర్వస్వంగా భావించి పార్టీ నినాదంతో ముందుకు సాగుతూ ఎన్నో అడుగుదుడుకులు ఎదుర్కొని ఎన్నో కష్టాలను ఎదుర్కొని కార్యకర్తలను కాపాడుకుంటూ ముందుకు సాగుతున్నామని మరి ఇంత కాలానికి పార్టీ మమ్మల్ని గుర్తించి ఈరోజు దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణ రెడ్డి మాకు ఈ అవకాశం కల్పించినందుకు జీవితాంతం ఆయనకి రుణపడి ఉంటామని ఎప్పటికీ ఆయనను మరిచిపోమని మాకు నిరంతరం మంత్రివర్యులు అందిస్తున్న సహాయసకారాలు మరవలేనివని ఆదురుపల్లి ప్రజా శ్రేయస్సు కొరకు మేము ఏది కావాలన్నా మాకు వెంటనే మంత్రివర్యులు స్పందించి మా ఊరికి ఆయన అందిస్తున్న సేవలు మరవలేనివని . మేము గాని మా ఊరు ప్రజల గాని ఎప్పుడూ ఆయనకి రుణపడి ఉంటామని.మా ఊరు టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ చీర్ల వెంకటయ్య, చేజర్ల మండల ముస్లిం మైనార్టీ నాయకుడు పఠాన్ షాన్వాస్, పీర్ల వెంకటయ్య, చవలం జనార్ధన్, మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు తరఫున మా ఊరు ప్రజల తరఫున ఆయనకి మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని. ఇలాగే ఎప్పటికీ మా ఊరి మీద ఆయన కరుణ ఆయన దయ ఉండాలని కోరుకుంటూ మాకు అవకాశం కల్పించిన మంత్రివర్యులకు మరొకసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన మాట్లాడటం జరిగింది.







